క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌కు సన్మానం



ఆది శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న కార్యవర్గ సభ్యులు

వేములవాడ: నూతనంగా ఎన్నికైన వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గుడిసె సదానందం, ఉపాధ్యక్షుడు ప్రతాప సంతోష్, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సహాయ కార్యదర్శి శంకర్, లైబ్రరీ సెక్రటరీ గుజ్జ మనోహర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ నాగుల సంపత్‌కుమార్, కోశాధికారి బొడ్డు ప్రశాంత్, ఈసీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

వేములవాడరూరల్: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వేములవాడ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన మ్యాకల సింగరయ్య, కోనాయపల్లికి చెందిన చింతలకోటి వెంకవ్వ, ఎరెల్లి శంకర్ కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం పరామర్శించారు. సంగ స్వామి, లింగంపల్లి కిరణ్ తదితరులున్నారు.

గడువు పొడిగింపు

సిరిసిల్లకల్చరల్: దూరదర్శన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్ట్రింగర్ పోస్టుల నియామకం చేపట్టింది. ఈ మేరకు ఫిబ్రవరి 27న నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించినట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాల కోసం సంబంధిత వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రజాస్వామ్య హక్కులు కోల్పోతున్నాం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రాంచంద్రం

సిరిసిల్లటౌన్: బీజేపీ పాలనలో పౌరులు జీవించే, మాట్లాడే హక్కులు కోల్పోతున్నామని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి రొడ్డ రాంచంద్రం అన్నారు. సోమవారం మాలల హక్కులపై ముద్రించిన కరపత్రాలను సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను అప్పనంగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేత

సిరిసిల్లటౌన్: రాజ్యసభ సభ్యుడు, మాజీ సీడబ్ల్యూసీ సభ్యుడు కే.కేశవరావును సోమవారం సిరిసిల్ల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య కలిశారు. హైదరాబాద్‌లో కేకే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

సిరిసిల్లకల్చరల్: రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్లకు మంగళవారం ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకట లక్ష్మణ్‌రావు, జోగినిపల్లి మోహన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన వైద్యులు శిబిరంలో చికిత్స అందిస్తారని పేర్కొన్నారు.

7న ప్రవేశ పరీక్ష

సిరిసిల్లకల్చరల్: రానున్న విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశం కోసం వరంగల్ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ట్రైబ్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించే పరీక్షను ఈనెల 7న నిర్వహించనున్నట్లు ఆ సంస్థల ప్రాంతీయ సమన్వయ అధికారి డీఎస్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం తంగళ్లపల్లి మండలం, ఇందిరమ్మ కాలనీలోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలనుంచి 12 గంటలకు పరీక్ష ముగుస్తుందన్నారు. ఇంటర్ ప్రవేశాల కోసం మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

ముస్తాబాద్: మండలకేంద్రంలో శ్రీమడేలేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రజక సహకార సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిష్ఠ ఉత్సవాలలో స్థాపిత దేవతా పూజ, హోమాలు, గర్తన్యాసం, యంత్రప్రతిష్ఠ, పూర్ణాహుతి కార్యక్రమాలను అర్చకులు హరీశ్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మట్టి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

చందుర్తి: ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసునమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. రామన్నపేట గ్రామ శివారు నుంచి ట్రాక్టర్‌లో ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి



వేములవాడ అర్బన్ : డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు



ముస్తాబాద్‌లో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వేములవాడ అర్బన్ : రైతులు పండించిన పంటకు బోనస్ చెల్లించాలని కోరుతూ వేములవాడ డిప్యూటీ తహసీల్దార్ దివ్యకు పట్టణ బీజేపీ నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు. బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు మాట్లాడుతూ.. ఎండిన పంటలకు పరిహారం చెల్లించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వివేక్ రెడ్డి, లక్ష్మీరాజం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: కాంగ్రెస్ వందరోజుల్లో ఆరు పథకాలు అమలుచేస్తామని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని బీజేపీ రూరల్ అధ్యక్షుడు జక్కుల తిరుపతి అన్నారు. వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. రుణమాఫీ, రైతుభరోసా, అకాలవర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి రవికిశోర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చందుర్తి: పంటలు ఎండిపోయిన రైతులకు రూ.25 వేల పరిహారాన్ని ప్రభుత్వం అందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు పొంచెట్టి రాకేశ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందించారు. బోనస్ ధరను ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. నాయకులు చింతకుంట గంగాధర్, పెరుక గంగరాజు, గడిగొప్పుల జీవన్, ఆది రవి, మెంగని రాజేందర్, శ్రీనివాస్, అయోధ్య పర్శరాములు, బొరిగాయ తిరుపతి, మర్రి రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందించారు. బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ మాట్లాడుతూ అకాలవర్షాలు, వడగళ్లతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేల పరిహారం ఇవ్వాలన్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేశ్, రమేశ్‌రెడ్డి, గిరి, మహేందర్, క్రాంతి, శ్రీనివాస్‌రావు, కల్యాణ్, కృష్ణ, శ్రీను, సత్యం పాల్గొన్నారు.

వీర్నపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలతో తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేశారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేల చొప్పున ఇవ్వాలన్నారు. మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు బోడ మల్లేశం, రమేశ్, పీర్యా, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన బాధిత రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు దాసరి గణేశ్ డిమాండ్ చేస్తూ తహసీల్దార్ రాంచందర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు సింగరవేణి కృష్ణహరి, మెడిశెట్టి బాలయ్య, సాయికిరణ్‌నాయక్, రవి, వెంకటేశ్, ఇల్లందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. బీజేపీ నాయకులు రాంలింగారెడ్డి, కాశీచరణ్ పాల్గొన్నారు.

కోనరావుపేట: ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.రూ.2లక్షల రుణమాఫీ ఇప్పటి వరకు అమలుచేయలదేన్నారు. వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. రామచంద్రం బెంద్రం శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, మల్లేశం, పోగుల లచ్చిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: సర్కార్ హామీలు అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి, ఎడపల్లి పర్శరామ్, అమిరిశెట్టి గంగయ్య, సుంకపాక ప్రభు, రాజూరి కిరణ్, రెడ్డవేని రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

బోయినపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. యాసంగి పంటలకు రూ. 500 బోనస్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, జోగినిపల్లి అజిత్‌రావు, చెన్నాడి అమిత్‌కుమార్, సత్తినేని భాగ్యలత మాధవ్, నాగయ్య, గుంటి శంకర్, కొంకటి శేఖర్, సృజన్ రెడ్డి, మహ్మద్ అజ్జు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బోయినపల్లిలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

బోయినపల్లి: మండలంలోని కోరెంలో సాయిరాం గ్రానైట్‌కు ఇచ్చిన అనుమతులు నిలిపివేయాలని గ్రామానికి చెందిన క్యాతం తిరుపతి రెడ్డి కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశాడు. కొండపోచమ్మ ఆలయం వద్ద సర్వే నంబర్ 528లో 4.16 హెక్టార్ల ప్రభుత్వ భూమిని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు సెప్టెంబర్, 27, 2022 నుంచి జూన్ 26– 2042 వరకు అనుమతులు ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. సదరు గ్రానైట్ కంపెనీ వారు గ్రామ పంచాయతీ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఈ ప్రాంతంలో ఎంతోమంది రైతుల భూములున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ శాఖ అనుమతులు ఇచ్చిన గ్రానైట్ క్వారీ పరిసరాల్లోనే కొండ పోచమ్మ ఆలయం ఉందని ఇక్కడికి ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారన్నారు. భక్తుల మనోభావాలు దృష్టిలో పెట్టుకుని గ్రానైట్ క్వారీకి ఇచ్చిన అనుమతులు నిలిపివేయాలని తిరుపతిరెడ్డి కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఘనంగా కొండమైసమ్మ జాతర

కోనరావుపేట: మండలకేంద్రంలో కొండ మైసమ్మ జాతర సోమవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ చారి, కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి గంగాధర్, మాజీ సర్పంచ్ పోకల రేఖ, నాయకులు బైరగోని నందూగౌడ్, రవీందర్ రెడ్డి, ఎల్లయ్య, గోపాల్, మాజీ జెడ్పీటీసీ గొట్టె రుక్మిణీ, తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి సంతకం ఫోర్జరీ

చందుర్తి(వేములవాడ): మండలంలోని జోగాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఎర్రం కవిత సంతకాన్ని ఫోర్జరీపై గతనెల 23వ పంచాయతీ కార్యదర్శి పోలీసులను ఆశ్రయించింది. వివరాల్లోకి వెళ్లితే గ్రామానికి చెందిన బుర్ర వెంకటితమ సంతకాన్ని ఫోర్జరీ చేసి ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో పేర్కొనంది. కాగా సదరు వ్యక్తి బ్యాంకు రుణాన్ని తీసుకునేందుకు నకిలీ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించాడని బ్యాంకు విచారణకు రావడంతో వెంటనే కార్యదర్శి కవిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలుసుకున్న మండల ప్రజాప్రతినిధి (అధికార పార్టీ) నాయకుడు జోక్యం చేసుకొని కేసును వాపసు తీసుకోవాలని ఒత్తిళ్లు చేయడంతో పోలీసుల విచారణకు పంచాయతీ కార్యదర్శి సహకరించనట్లు తెలుస్తోంది. ఫోర్జరీ కేసులో పోలీసులు గ్రామపంచాయతీ స్టాఫ్‌లు పంపించాలని ఎస్సై కోరినప్పటికీ కార్యదర్శి స్పందించలేదు. కాగా ఈ విషయమై ఎస్సై శ్రీకాంత్‌ను వివరణ కోరగా ఫోర్జరీకి పాల్పడిన వెంకటిపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన ప్రశాంత్

తంగళ్లపల్లి: తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను సోమవారం తంగళ్లపల్లి మండల ఫిషరీస్ నాయకుడు చెన్నమనేని ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తంగళ్లపల్లిలో చేపలుపట్టే వారి అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు.

మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం

సిరిసిల్లటౌన్: తొమ్మిదో వార్డులోని ఎదురుగుట్ట ఆలయంలో మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, నాయకులు అడ్డగట్ల మురళి, ఎం. దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మండలంలోని రాచర్లగుండారం గ్రామ శివారులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు.వీర్నపల్లి మండలం మద్దిమల్ల తండాకు చెందిన శ్రీరాం, రాములునాయక్ ద్విచక్ర వాహనంపై ఎల్లారెడ్డిపేటకు వచ్చి తిరిగి మద్దిమల్ల తండాకు వెళ్తుండగా అటవీ ప్రాంతంలో కోతుల గుంపు అడ్డుగా వచ్చింది. వాటిని తప్పిస్తుండగా అదుపుతప్పి కిందపడగా ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రైవేట్ వాహనంలో సిరిసిల్ల ఏరియాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాంపల్లి శివారులో మరో వ్యక్తికి..

వేములవాడ అర్బన్ : వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లి శివారులో కరీంనగర్– వేములవాడ ప్రధాన రహదారిపై కారు, ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో వేములవాడ మండలం చింతలఠాణా గ్రామానికి చెందిన బడుగు సునీల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వేములవాడ ఏరియా ఆస్పత్రికి, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.

పేపర్ పంపిణీదారులకు బీమా కల్పించాలి

సిరిసిల్ల: పేపర డిస్ట్రిబ్యూటర్స్‌కు రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, పేపర్ పంపిణీదారులకు ఈ–బైక్స్ అందించాలని పేపర్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల సత్యం కోరారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మానేరుతీరంలో ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ భవనంలో జిల్లా అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం సోమవారం జరిగింది. పేపర్ ఏజెంట్లు చాలీచాలని కమీషన్‌తో సేవలు అందిస్తున్నారని వివరించారు. పేపర్ బాయ్స్‌కు ప్రభుత్వం సైకిళ్లు పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కోశాధికారి రాజేందర్, జిల్లా అధ్యక్షులు యెల్లె రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షుడు గొల్లపెల్లి మల్లేశంగౌడ్, కోశాధికారి బొద్దుల బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి గూడెల్లి నాగభూషణం, కార్యవర్గ సభ్యులు బైరి దేవదాస్, పిస్క సాయికుమార్, రాగుల వేణు, నక్క వెంకటేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నాయబ్ తహసీల్దార్‌గా జయంత్

కోనరావుపేట: మండల నాయబ్ తహసీల్దార్‌గా జయంత్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు పనిచేసిన సత్యనారాయణ బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన జయంత్‌కుమార్‌కు కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట తహసీల్దార్లు విజయ్‌ప్రకాశ్‌రావు, రాంచందర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కాల్వ ప్రవీణ్‌కుమార్, ఎల్లారెడ్డిపేట యూనిట్ అధ్యక్షుడు ఎండీ గౌసొద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు.

భూ వివాదంలో తమ్ముడిపై కేసు

చందుర్తి(వేములవాడ): ఇంటి స్థలం వద్ద తలెత్తిన భూవివాదాన్ని దృష్టిలో పెట్టుకుని అన్నపై దాడి చేసిన తమ్ముడిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. రామన్నపేటకు చెందిన గుండోజి రాజేశం, గుండోజీ శ్రీనివాస్‌లు ఇద్దరు అన్నదమ్ములు ఇంటి స్థలం వద్ద గొడవ పడ్డారన్నారు. ఈ గొడవలో ఆగ్రహానికి లోనైన శ్రీనివాస్ అన్న రాజేశంపై దాడి చేసి ముఖం, గదవపై గాయపర్చినట్లు తెలిపారు. రాజేశం ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ వివరించారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అరుట్ల అంజిరెడ్డి ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు రాజీనామా పత్రం పంపించినట్లు తెలిపారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన

ముస్తాబాద్: మండలంలోని మండల వనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం అధ్యక్షురాలు సంతోష మాట్లాడుతూ ఆరు నెలలుగా బిల్లులు, వేతనాలు ఇప్పటి వరకు రాలేదన్నారు. వేతనాలు రూ.10వేలు చేయాలని కోరారు. నాలుగు నెలలుగా దొడ్డురకం బియ్యం ఇస్తున్నారని, కూరగాయలు, నూనెల ధరలు పెరిగాయని బిల్లులు పెంచాలన్నారు. ఇక్కడ దివ్య, నర్సవ్వ, దేవలక్ష్మి, లక్ష్మి, రాజవ్వ, లచ్చవ్వ, లక్ష్మి, వెంకటవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో సీటు

వీర్నపల్లి: మండలంలోని వన్‌పల్లి మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న అదే గ్రామానికి చెందిన విద్యార్థి దొనపాటి మను వర్షిత్ రెడ్డి నవోదయలో సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల జ్యోతి సోమవారం తెలిపారు.

రక్తదానం



రక్తదానం చేస్తున్న పల్లి ప్రశాంత్

సిరిసిల్లటౌన్: వేములవాడకు చెందిన ఓ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరం పడింది. ఈవిషయం తెలుసుకున్న వాత్సల్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లి ప్రశాంత్ వెంటనే స్పందించి సిరిసిల్ల జిల్లాసుపత్రిలోని బ్లడ్‌బ్యాంకులో రక్తాన్ని అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఆకారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ‘గృహజ్యోతి’

ఎల్లారెడ్డిపేట: గృహజ్యోతి పథకంలో అర్హులందరికీ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. గృహజ్యోతి పథకంలో తెల్లరేషన్‌కార్డు ఉన్న వారందరికీ 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. జీరో బిల్లు నమోదులో సాంకేతిక సమస్యలు రావడం వల్లే కొందరికి ఉచిత బిల్లు ఈనెలలో రాలేదన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో ఆధారాలు చూపి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నమోదు చేయించాలని కోరారు. నాయీ బ్రాహ్మణులు, రజకులకు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. సమావేశంలో మండలశాఖ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, చేపూరి రాజేశం, బుగ్గ కృష్ణమూర్తి, చెన్ని బాబు, రాజునాయక్ తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



ముస్తాబాద్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీవో శేషాద్రి



కోనరావుపేట: నిజామాబాద్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ నర్సయ్య

ముస్తాబాద్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీవో శేషాద్రి అన్నారు. ముస్తాబాద్ మండలం గూడెంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. జిల్లాలో వరికోతలు మొదలయ్యాయని, అందుకు అనుగుణంగా ఆయా గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. మాయిశ్చర్ చూసుకుని రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాలకు తరలించాలని తెలిపారు. మార్కెటింగ్ డీపీఎం పాపారావు, ఎంపీడీవో భాస్కరశర్మ, ఏపీఎంలు దేవరాజు, శ్రీనివాస్, సీసీలు పద్మ, లక్ష్మణ్, శోభన్, శుభోదయ మండల సమాఖ్య అధ్యక్షురాలు, వీవోలు సభ్యులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

కోనరావుపేట: రైతులకు కొనుగోలు కేంద్రాలతోనే మద్దతు ధర లభిస్తుందని సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య అన్నారు. నిజామాబాద్‌లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, డైరెక్టర్ రంగారెడ్డి, వైస్ఎంపీపీ వంగపెల్లి సుమలత, నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో...

మండలంలోని జై సేవాలాల్ ఊరుతండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీఏ పీడీ శేషాద్రి ప్రారంభించారు. డీపీఎం అయిల్నేని పాపారావు, ఏపీఎం శ్రీనివాస్, ఐకేపీ ఎపీఎం రాకేశ్, సీసీ జనార్దన్, శ్రీదేవి, రేణుక, శోభారాణి, బాలరాజు, మండల సమాఖ్య అధ్యక్షురాలు యమున, మహిళా సంఘం సభ్యురాళ్లు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని జవహర్‌లాల్ నాయక్ తండాలో సోమవారం ఐకేపీ ఏపీఎం నర్సయ్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ సిబ్బందితో ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. సీసీ శ్యామల, ఏఈవో ఫాజల్, కార్యదర్శ ప్రవీణ్, వీవో అనిత, ప్రియాంక, తిరుపతి, రైతులు మహిళాసంఘాల నాయకురాళ్లు పాల్గొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ సిబ్బంది, రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. డీసీఎంఎస్, మార్కెట్ యార్డు సిబ్బంది ఉన్నారు.

కేటీఆర్‌తోనే అన్నిరంగాల్లో అభివృద్ధి



మాట్లాడుతున్న గజభీంకార్ రాజన్న

తంగళ్లపల్లి: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందని, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..కేటీఆర్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసు కాబట్టే ఐదోసారి గెలిపించారన్నారు. నేత కార్మికులకు బతుకమ్మ చీరల సబ్సిడీ అందించడం నిరంతర ప్రక్రియ అని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ఇవ్వాల్సిన అవసరముందన్నారు. కేటీఆర్‌ను విమర్శించే స్థాయి కేకేకు లేదని మరోసారి కేటీఆర్‌పై అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మానస, మాజీ ఏఎంసీ చైర్ పర్సన్ పూసపెల్లి సరస్వతి, మాజీ సర్పంచ్ కోడం సంధ్యారాణి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిగెల రాజు, మాట్ల మధు, వలకొండ వేణుగోపాల రావు, కుర్మ రాజయ్య, సురభి నవీన్ రావు, నక్క కొమురయ్య, గుగ్గిళ్ల అంజయ్య, క్యారం జగత్ తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల కేసులు ఎత్తివేయాలి

సిరిసిల్లటౌన్: పోడు భూముల పోరాటంలో పాల్గొన్న వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రజాసంఘాల ప్రతినిధి మల్లారపు అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సిరిసిల్ల కోర్టుకు హాజరైన ప్రజాసంఘాల నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. పోడు రైతుల పక్షాన న్యాయపోరాటం చేసిన ప్రజాసంఘాల నేతలపై కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పించడాన్ని ఖండించారు. 50 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు హక్కు పత్రాలను అందించాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు జూలపెల్లి మనోజ్‌కుమార్, కొమురయ్య, జింక పోషయ్య, గుర్రపు నరేశ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణం

చందుర్తి : మండలకేంద్రంలో బీరప్ప ఉత్సవాల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రభుత్వ విప్ శ్రీనివాస్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. బీరప్ప, కమరావతి కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి, పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్, చందుర్తి జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, చందుర్తి సింగిల్‌విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఎంపీటీసీ సభ్యులు మ్యాకల గణేశ్, నాయకులు పులి సత్తయ్య, దారం చంద్రం, బీం రరాజు కనుకరాజు తదితరులు పాల్గొన్నారు.

భవన కార్మికుల హామీలు అమలు చేయాలి




మాట్లాడుతున్న ఎగమంటి ఎల్లారెడ్డి

సిరిసిల్లటౌన్: భవన నిర్మాణ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం సిరిసిల్లలోని పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 60 ఏళ్లు నిండిన కార్మికులకు సామాజిక పెన్షన్లు అందించాలని, సబ్సిడీపై వాహనాలు అందించాలన్నారు. భవన కార్మికుల సమస్యల పరిష్కారానికి మంగళవారం సిరిసిల్లలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కోడం రమణ, ఎలిగేటి రాజశేఖర్, ఒగ్గు గణేష్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం చోరీ

సిరిసిల్లక్రైం: పట్టణంలో 28 వార్డులో ఇంటి వద్ద పార్క్ చేసిన ఎక్స్‌ఎల్ వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తి సోమవారం రాత్రి దొంగిలించాడు. సంబంధిత వాహన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ ఫుటేజీని పరిశీలించి వాహనాన్ని దొంగిలిస్తున్న ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఎవరైనా దొంగను గుర్తిస్తే సిరిసిల్ల టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సిరిసిలటౌన్: సిరిసిల్లలోని వికాస్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు సోమవారం జరిగిన ఫేర్‌వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో కరెస్పాండెంట్ గుగ్గిళ్ల జగన్‌గౌడ్, ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలన్నారు. కళాశాలలో లెక్చరర్స్‌కు హెల్మెట్స్ బహుమతిగా ఇచ్చి విద్యార్థులు తమ అధ్యాపకుల ఆదర్శంతో ముందుకుసాగాలని కోరారు. కళాశాల లెక్చరర్స్, తదితరులు పాల్గొన్నారు.